www.aksharadarbar.com

అక్షర దర్బార్

voice of the people

గురువారం 22, ఆగస్టు 2024

తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక : 169 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

- కాంగ్రెస్ లో చేరాలనుకుంటే నామినేటెడ్ పోస్టుకు రాజీనామా చేయాలి
- నిబద్ధత అనేది మా నుంచి నేర్చుకోవాలి
- ఇక్కడ కొండా సురేఖ, మురళి పరిపాలన ఉంది
- బీదలకు అన్యాయం జరిగితే సహించం
- అధిష్టానం దృష్టికి తీసుకెళ్తాం
- పరోక్షంగా ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్యపై మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఫైర్

2 లో

చూస్తూ ఊరుకోం!

సిగ్గు, లజ్జ ఉంటే రాజీనామా చేయాలి

పేద ప్రజలకు, కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అన్నారు. ఇక్కడ కొండా సురేఖ, కొండా మురళి పాలన ఉందని ఆయన చెప్పారు. సిగ్గు లజ్జ ఉంటే నామినేటెడ్ పోస్టుకు రాజీనామా చేయాలని పరోక్షంగా ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్యను ఉద్దేశించి అన్నారు. గురువారం కొండా మురళి వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పర్యటించారు. కొద్ది రోజుల క్రితం పోచమ్మమైదాన్ ప్రాంతంలో జీడబ్ల్యూఎంసీ తొలగించిన డబ్బాల నిర్వాహకులను కలిశారు. నేనున్నానని, అధైర్య పడద్దని వారికి భరోసా ఇచ్చి కొంత ఆర్థిక సహాయం కూడ చేశారు. ఆయన ఈ సందర్భంగా ఘాటు వ్యాఖ్యలు చేయటం సంచలనం కలిగించింది. ఇటీవల బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్యపై మురళి పరోక్షంగా తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఒక బీసీ నాయకుడివై ఇలా ఉపాధి పొందుతున్న కొందరి డబ్బాలను కులగొట్టించడం కరెక్ట్ కాదని అన్నారు. అవసరమైతే మరో నాలుగు పోచమ్మ టెంపుల్స్ కట్టించు. అంతేగాని బీదలకు అన్యాయం చేయడం మంచిది కాదు. వేరే పార్టీ నుంచి వచ్చిన నువ్వు ఆ పార్టీ నుంచి పొందిన నామినేట్ పదవైన ఎమ్మెల్సీకి రాజీనామా చేయాలి.బీసీలుగా మనకు ఆత్మగౌరవం ఉంది. దాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరోజు నేను దేశంలోనే ఏకగ్రీవంగా ఒక పార్టీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నిక కాగా మరో పార్టీలో చేరగానే ఎమ్మెల్సీగా రాజీనామా చేశాను. అందరూ ఆశ్చర్యపడ్డారు. నేను ఎమ్మెల్సీగా పోటీ చేసిన సమయంలో బీజేపీ, టిడిపి వారు ఎవరూ నామినేషన్ వేయలేదు. కొండా మురళి ఉంటే ప్రజలకు న్యాయం జరుగుతుందని అనుకున్నారు. కానీ నామినేటెడ్ పోస్ట్ తీసుకుని ఈడికి వచ్చి కాంగ్రెస్ పార్టీ వాళ్లను ఇబ్బంది పెడుతానంటే చూస్తూ ఊరుకోమని కొండా మురళి అన్నారు.

— అక్షరదర్బార్, వరంగల్:

పూర్తి స్థాయిలో రుణమాఫీ చేస్తే

రాజీనామాలకు సిద్ధం

- రుణ మాఫీ లెక్కలు చూపించాలి
- వేల మంది రైతులకు మాఫీ కాలేదు..
- రైతుల పక్షాన ఉద్యమిస్తాం..
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు ధర్నా
- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు

వివరాలు లోపలిపేజీలో..

28న ఓరుగల్లుకు

గవర్నర్ రాక..

- పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు
- కలెక్టర్ డాక్టర్ సత్య శారద

2 లో

నగరంలో అంతర్రాష్ట్ర

దొంగల ముఠా

వివరాలు 4వ పేజీలో..

2 లో

గంజాయిని

తరిమికొడుదాం

- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

సరిలేరు నీకెవ్వరు!

ఏ ఎండకు ఆ గొడుగు పడుతూ.. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరుతూ.. చాపకింద నీరులా భూకబ్జాలు, సెటిల్‌మెంట్లతో తన పని తాను సైలెంట్‌గా చేసుకుపోవడంలో ఆ కార్పొరేటర్ దిట్ట. గత గ్రేటర్ ఎన్నికల్లో హన్మకొండ పరిధిలోని ఓ డివిజన్ నుంచి ఇండిపెండెంట్‌గా పోటీచేసి గెలిచిన ఆయన.. తొలుత బీఆర్ఎస్‌లో, తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. అయితే.. తన డివిజన్ పరిధిలోని రూ.కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములతోపాటు ప్రైవేట్ వ్యక్తుల జాగలపై కన్నేసిన ఆయన.. తాతలు, తండ్రుల పేర దొంగ పత్రాలు, నకిలీ డ్యాక్యుమెంట్లు సృష్టించి భూములు కొల్లగొడుతున్నాడు.

— అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి

బ్లాక్‌మెయిలింగ్‌లో మారాజు !

2 లో

'అక్షరదర్బార్' చేతిలో సదరు ప్రజాప్రతినిధి అక్రమాల చిట్టా

- దొంగపత్రాలు, నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి బెదిరింపులు
- తమ్ముడు, కుటుంబ సభ్యులను అడ్డంపెట్టుకొని దౌర్జన్యాలు
- తండ్రి, తాతల భూములంటూ ఆక్రమణలు
- అమాయకులను టార్గెట్ చేస్తూ ఇష్టారీతిన వసూళ్లు..
- డివిజన్ పరిధిలో యథేచ్ఛగా భూకబ్జాలు, సెటిల్‌మెంట్లు..
- బట్టబయలవుతున్న హన్మకొండలోని ఓ కార్పొరేటర్ అక్రమాలు..
- గొంతువిప్పుతున్న బాధితులు.. కదులుతున్న డొంక..!
- ఇప్పటికే సీపీ దృష్టికి పంచాయతీ... ఏసీపీకి విచారణ బాధ్యతలు

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

సరిలేరు నీకెవ్వరు!

బ్లాక్‌మెయిలింగ్‌లో మారాజు !

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి :

ఏ ఎండకు ఆ గొడుగు పడుతూ.. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరుతూ.. చాపకింద నీరులా భూకబ్జాలు, సెటిల్‌మెంట్లతో తన పని తాను సైలెంట్‌గా చేసుకుపోవడంలో ఆ కార్పొరేటర్ దిట్ట. గత గ్రేటర్ ఎన్నికల్లో హన్మకొండ పరిధిలోని ఓ డివిజన్ నుంచి ఇండిపెండెంట్‌గా పోటీచేసి గెలిచిన ఆయన.. తొలుత బీఆర్ఎస్‌లో, తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. అయితే.. తన డివిజన్ పరిధిలోని రూ.కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములతోపాటు ప్రైవేట్ వ్యక్తుల జాగలపై కన్నేసిన ఆయన.. తాతలు, తండ్రుల పేర దొంగ పత్రాలు, నకిలీ డ్యాక్యుమెంట్లు సృష్టించి భూములు కొల్లగొడుతున్నాడు. తన తమ్ముడు, కుటుంబ సభ్యులను రంగంలోకి దింపి దౌర్జన్యాలకు తెగబడుతున్నాడు. బాధితులను భయాందోళనకు గురిచేస్తున్నాడు. అమాయకులను టార్గెట్ చేస్తూ ఇష్టారీతిన వసూళ్లకు పాల్పడుతున్నాడు. ఇటీవల కార్పొరేటర్ వేధింపులు ముదిరిపాకాన పడటంతో భరించలేని కొందరు ప్లాట్ల యజమానులు నోరు విప్పారు. ఏకంగా సీపీ అంబర్ కిశోర్ ఝాను కలిసి కార్పొరేటర్‌పై ఫిర్యాదు చేయడంతో పాటు ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్పొరేటర్ ఆగడాలకు విసుగెత్తిన మరికొందరు బాధితులు సైతం ఒక్కరొక్కరుగా బయటకు వస్తున్నారు. పోలీసులకు ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నారు. ఈక్రమంలోనే సదరు కార్పొరేటర్ భూకబ్జాల చిట్టా 'అక్షరదర్బార్' చేతికి చిక్కింది.

- 3003లో విక్రయం

హనుమకొండ హంటర్ రోడ్‌లోని జూపార్క్ సమీపంలో గల అవంతి స్కూల్ ప్రాంతంలో 29 గుంటల భూమి ఉంది. ఇందులో మొత్తం 14 ప్లాట్లు ఉండగా, 20 ఏండ్ల కిందటే కొనుగోలుదారులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఆ తర్వాత కాలక్రమంగా ప్లాట్లన్నీ చేతులు మారుకుంటూ వచ్చాయి. కొందరు ఇండ్లు కూడా కట్టుకున్నారు. అయితే తాజాగా, 29 గుంటల జాగపై ఇదే ప్రాంతానికి చెందిన కార్పొరేటర్ కన్నుపడింది. ఇందులో 13 గుంటలు సదరు కార్పొరేటర్ కుటుంబ సభ్యులు 2003లో అమ్మారు. మిగతా 16 గుంటల భూమి కూడా అదే సమయంలో ఆయన బంధువులు విక్రయించారు. ఈ 29 గుంటల భూమినీ తిరిగి ఐదేళ్ల క్రితం పాత పాసు బుక్కుల ద్వారా అప్పటి సబ్ రిజిస్ట్రార్ సహాయంతో అక్రమంగా కార్పొరేటర్ కుటుంబ సభ్యులు, బంధువుల పేరా రిజిస్ట్రేషన్ జరిగింది. ఇప్పుడు 13 గుంటలు కాదు ఏకంగా 29 గుంటల భూమి తమదేనని కార్పొరేటర్ తన కుటుంబ సభ్యులతో కలిసి కబ్జాకు స్కెచ్ వేశాడు. 29 గుంటల్లోని ప్లాట్లు తనకు చెందుతాయని తాను సృష్టించిన డాక్యుమెంట్లతో ఓనర్లను భయాందోళనకు గురి చేస్తున్నాడు. ఎప్పుడో తాము కొనుక్కున్న జాగను ఇప్పుడు నాదే అంటే ఎలాగని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాగ ఇవ్వడం కుదరకపోతే మొత్తం ప్లాట్ల ఓనర్లు ఒక్కొక్కరు రూ. 20 లక్షల చొప్పున చెల్లించాలని 'రాజు'లాగా సదరు కార్పొరేటర్ హుకుం జారీచేడయంతో ఓనర్లంతా భయాందోళనకు గురవుతున్నారు.

- త్వరలో చర్యలకు రంగం సిద్ధం

కార్పొరేటర్ వేధింపులు ఎక్కువ కావడంతో ఇక చేసేదేంలేక మంగళవారం సీపీ అంబర్ కిశోర్ ఝాను కలిసి తమ గోడు వెల్లబోసుకున్నారు. కార్పొరేటర్ నుంచి తమ ప్లాట్లకు రక్షణ కల్పించాలని, ఆయనపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. అయితే.. బాధితుల ఫిర్యాదును సీపీ సీరియస్‌గా తీసుకున్నట్లు సమాచారం. అంతేకాదు ఈ అంశంపై విచారణ బాధ్యతలను హనుమకొండ ఏసీపీ కొత్త దేవేందర్ రెడ్డికి అప్పగించినట్లు తెలిసింది. బాధితుల ఫిర్యాదుపై పూర్తి విచారణ చేపట్టిన పోలీసులు కార్పొరేటర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం.

'అక్షరదర్బార్' చేతిలో సదరు ప్రజాప్రతినిధి అక్రమాల చిట్టా

- దొంగపత్రాలు, నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి బెదిరింపులు
- తమ్ముడు, కుటుంబ సభ్యులను అడ్డంపెట్టుకొని దౌర్జన్యాలు
- తండ్రి, తాతల భూములంటూ ఆక్రమణలు
- అమాయకులను టార్గెట్ చేస్తూ ఇష్టారీతిన వసూళ్లు..
- డివిజన్ పరిధిలో యథేచ్ఛగా భూకబ్జాలు, సెటిల్‌మెంట్లు..
- బట్టబయలవుతున్న హన్మకొండలోని ఓ కార్పొరేటర్ అక్రమాలు..
- గొంతువిప్పుతున్న బాధితులు.. కదులుతున్న డొంక..!
- ఇప్పటికే సీపీ దృష్టికి పంచాయతీ... ఏసీపీకి విచారణ బాధ్యతలు

28న ఓరుగల్లుకు
గవర్నర్ రాక..

- పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

అక్షరదర్బార్, వరంగల్: తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఈనెల 28న వరంగల్ నగర పర్యటన నేపథ్యంలో పక్కడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి గవర్నర్ పర్యటన ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 28న హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాకు చెందిన ప్రముఖ రచయితలు కళాకారులు వివిధ జాతీయ రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీతలతో గవర్నర్ పరస్పరంగా చర్చిస్తారని, తదనంతరం వరంగల్, హనుమకొండ జిల్లాలలోని ఖిలా వరంగల్, వేయి స్తంభాల గుడి, భద్రకాళి, పద్మాక్షి దేవాలయం ఇతర స్థానిక ప్రముఖ ప్రదేశాలను సందర్శిస్తారని కలెక్టర్ అన్నారు. ఏర్పాట్లలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని అన్నారు.

గంజాయిని తరిమికొడుదాం

- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా
- డ్రగ్స్ కంట్రోల్ టీం ఏర్పాటుతో సత్ఫలితాలు

అక్షరదర్బార్, హనుమకొండ: ప్రజలు, పోలీసులు సమిష్ఠిగా కలిసి వరంగల్ కమిషనరేట్ నుండి గంజాయి మహమ్మారీని తరిమికొడుదామని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా నియంత్రణకు 20మందికి పైగా పోలీసు అధికారులు, సిబ్బందితో వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రగ్స్ కంట్రోల్ టీం పనితీరుపై వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ఓ పత్రికా ప్రకటన చేశారు. నేటి సమాజంలో ప్రమాదకారిగా మారిన గంజాయిని కట్టిడి చేయాలనే లక్ష్యంతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసిన డ్రగ్స్ కంట్రోల్ టీంతో నెల రోజుల్లోనే సత్ఫలితాలు అందుతున్నాయన్నారు. ఇప్పటి వరకు 14 కేసులు నమోదు చేసి 33 మంది గంజాయి విక్రయదారులను అరెస్టు చేశామని తెలిపారు. ఎవరైనా గంజాయి విక్రయాలు, సేవిస్తున్న సమాచారం వుంటే తక్షణమే 8712584473 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.

చూస్తూ ఊరుకోం!

- సిగ్గు, లజ్జ ఉంటే రాజీనామా చేయాలి
- కాంగ్రెస్ లో చేరాలనుకున్నోళ్లు నామినేటెడ్ పోస్టుకు రాజీనామా చేయాలి
- నిబద్దత అనేది మా నుంచి నేర్చుకోవాలి
- ఇక్కడ కొండా సురేఖ, మురళి పరిపాలన ఉంది
- బీదలకు అన్యాయం జరిగితే సహించం
- అధిష్టానం దృష్టికి తీసుకెళ్తాం
- పరోక్షంగా ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్యపై మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఫైర్

అక్షరదర్బార్, వరంగల్: పేద ప్రజలకు, కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అన్నారు. ఇక్కడ కొండా సురేఖ, కొండా మురళి పాలన ఉందని ఆయన చెప్పారు. సిగ్గు లజ్జ ఉంటే నామినేటెడ్ పోస్టుకు రాజీనామా చేయాలని పరోక్షంగా ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్యను ఉద్దేశించి అన్నారు. గురువారం కొండా మురళి వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పర్యటించారు. కొద్ది రోజుల క్రితం పోచమ్మమైదాన్ ప్రాంతంలో జీడబ్ల్యూఎంసీ తొలగించిన డబ్బాల నిర్వాహకులను కలిశారు. నేనున్నానని, అధైర్య పడద్దని వారికి భరోసా ఇచ్చి కొంత ఆర్థిక సహాయం కూడ చేశారు. ఆయన ఈ సందర్భంగా ఘాటు వ్యాఖ్యలు చేయటం సంచలనం కలిగించింది. ఇటీవల బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్యపై మురళి పరోక్షంగా తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఒక బీసీ నాయకుడివై ఇలా ఉపాధి పొందుతున్న కొందరి డబ్బాలను కులగొట్టించడం కరెక్ట్ కాదని అన్నారు. అవసరమైతే మరో నాలుగు పోచమ్మ టెంపుల్స్ కట్టించు. అంతేగాని బీదలకు అన్యాయం చేయడం మంచిది కాదు. వేరే పార్టీ నుంచి వచ్చిన నువు ఆ పార్టీ నుంచి పొందిన నామినేట్ పదవైన ఎమ్మెల్సీకి రాజీనామా చేయాలి. బీసీలుగా మనకు ఆత్మగౌరవం ఉంది. దాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరోజు నేను దేశంలోనే ఏకగ్రీవంగా ఒక పార్టీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికకాగా మరో పార్టీలో చేరగానే ఎమ్మెల్సీగా రాజీనామా చేశాను. అందరూ ఆశ్చర్యపడ్డారు. నేను ఎమ్మెల్సీగా పోటీ చేసిన సమయంలో బీజేపీ, టిడిపి వారు ఎవరూ నామినేషన్ వేయలేదు. కొండా మురళి ఉంటే ప్రజలకు న్యాయం జరుగుతుందని అనుకున్నారు. కానీ నామినేటెడ్ పోస్ట్ తీసుకుని ఈడికి వచ్చి కాంగ్రెస్ పార్టీ వాళ్లను ఇబ్బంది పెడుతానంటే చూస్తూ ఊరుకోమని కొండా మురళి అన్నారు. బీదల కోసం పనిచేస్తాం. దమ్ము ధైర్యం ఉంటే నాలాగా భూమి అమ్మి రాజకీయాల్లో కొట్లాడాలి. కంచే చేను వేసినట్టు ఉంది. కొండా మురళి, కొండా సురేఖ ఉన్నారు. కుమార్ ఉన్నారు. కరాకండిగా చెప్తున్నా. ఇలా పేదల డబ్బాలను తొలగిస్తే గుర్తింపు రాదు. అది గుర్తింపు కాదు. ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఎవరైనా కాంగ్రెస్ లోకి రావాలనుకుంటే నామినేటెడ్ పోస్ట్ కు రాజీనామా చేయాలి. చేస్తేనే ఇజ్జత్ ఉంటది. నిబద్ధత అనేది మా నుంచి నేర్చుకోవాల్సి ఉంది. పదేళ్ల నుంచి వెనుకబడి ఉన్నావు. గుడిసెలను తొలగింప చేస్తావా అని ఫైర్ అయ్యారు. అదిష్టానం దృష్టికి కూడా తీసుకెళ్తామని అన్నారు. ఇక్కడ కొండా సురేఖ, కొండా మురళి పరిపాలన ఉంది. నిన్న మొన్న వచ్చిండు ఆయన. సిగ్గు లజ్జ ఉంటే రాజీనామా చేసి గెలవాలని అన్నారు. మురళి చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపాయి. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యను ఉద్దేశించి ఆయన చేసిన ఘాటు వ్యాఖ్యల వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

పూర్తి స్థాయిలో రుణమాఫీ చేస్తే రాజీనామాలకు సిద్ధం..!

- రుణ మాఫీ లెక్కలు చూపించండి
- వేల మంది రైతులకు మాఫీ కాలేదు..
- రైతుల పక్షాన ఉద్యమిస్తాం..
- రైతు ధర్నాలో మాజీ ఎమ్మెల్యే చల్లా

రైతు ధర్నాలో మాట్లాడుతున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

అక్షర దర్బార్, పరకాల : తెలంగాణ రైతులందరికీ ప్రభుత్వం పూర్తిగా రుణమాఫీ చేస్తే ఒక హరీష్ రావే కాకుండా బీఆర్ఎస్ పార్టీ మొత్తం రాజీనామా చేస్తామని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సవాల్ విసిరారు. గురువారం రుణమాఫీపై మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వంపై రణం చేసేందుకు, అన్నదాతకు అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పరకాల పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో రైతులతో కలిసి రైతు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేశారని, కాంగ్రెస్ ఎన్నికల్లో చెప్పింది రూ.40 వేల కోట్లు, ఎస్ఎల్ బీసీలో చెప్పింది రూ.49 వేల కోట్లు, కేబినెట్ లో చెప్పింది రూ.30 వేల కోట్లు, మొన్న ప్రకటించింది రూ.17900 కోట్లు, కానీ ఇప్పటివరకు రైతులకు చేరింది కేవలం రూ.7500 కోట్లు మాత్రమేనని తెలిపారు. రకరకాల సాకులు చెబుతూ కొర్రీలు, కోతలు పెట్టి అన్నదాతలను నిండా ముంచింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని మండిపడ్డారు. బ్యాంకుల చుట్టూ అధికారుల చుట్టూ రైతులు తిరగలేక అటు వ్యవసాయ పనులు చేసుకుంటూ ఆగమతున్నారని, రైతు భరోసాను ఎత్తగొట్టి రైతు రుణమాఫీ పేరుతో రేవంత్ రెడ్డి చేసిన డ్రామా పేలయ్యిందని, కాంగ్రెస్ చేతిలో దగాపడ్డ రైతన్నలు తిరగబడటానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రూ.2 లక్షలు రుణమాఫీ అయ్యేదాకా ఆగేది లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ మెడలు వంచి రుణమాఫీ చేయిస్తాం. స్థానిక ఎమ్మెల్యేకు రైతులపైన నిజంగా ప్రేమ ఉంటే రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయించాలని డిమాండ్ చేశారు.

ధర్నాలో పాల్గొన్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

రుణమాఫీపై బీఆర్ఎస్ ధర్నా..

అక్షర దర్బార్ భూపాలపల్లి: భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మాజీ జెడ్పీ చైర్ పర్సన్, భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ రైతు రుణ మాఫీపై రైతుల భిక్షాటన, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ.. తక్షణమే రూ.2లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ చేయమంటే బ్యాంక్ ఆధార్ లింక్ కాలేదని, ఆధార్, ఫోన్ లింక్ కాలేదని కల్లబొల్లి కబుర్లు చెప్పుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని దుయ్యబట్టారు. ఎన్నికల హామీలు అమలయ్యే దాక ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని చెప్పారు.

రాస్తారోకో చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

అక్షర దర్బార్,భూపాలపల్లి: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఏఐఎస్ఏ, విసీకే ఎంఆర్పీఎస్, ఐఎఫ్టీయూ, బీఎస్ యూ ఉమ్మడిగా నిర్వహించిన కార్యక్రమంలో సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపెల్లి మల్లేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. కార్యక్రమంలో బీఎస్ యూ ఉమ్మడి జిల్లాల ఇంచార్జి మంద సురేష్, ఐఎఫ్ టీయూ రాష్ట్ర ఆర్గనైసింగ్ సెక్రటరీ చంద్రగిరి శంకర్, విసీ కే జిల్లా ఇంచార్జి అంబాల అనిల్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెల దేవరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్, జిల్లా కార్యదర్శి బచ్చల చిరంజీవి, శీలపాక హరీష్ మాదిగ, రత్నం కాంతయ్య, కళ్యాణ్ పాల్గొన్నారు.

మొక్కను నాటుతున్న జెడ్పీ సీఈవో విజయలక్ష్మి

అమ్మ పేరు మీద ఓ చెట్టు

అక్షర దర్బార్, మహాదేవపూర్ : హరితహారం లో భాగంగా అమ్మ పేరు మీద నాటుదాం ఓ చెట్టు అనే నినాదంతో గురువారం మహదేవపూర్ మండలంలో మొక్కలు నాటారు. జెడ్పీ సీఈవో విజయలక్షి పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అమ్మ పేరు పై ఒక మొక్కను నాటి సంరక్షించాలని, దాంతో భావితరాలు సుభిక్షంగా ఉంటాయని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీ ఓ ప్రసాద్, ఏపీవో రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు పాల్గొన్నారు.

అసమాన కలం యోధుడు 'షోయబ్ ఉల్లాఖాన్'

టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య

నివాళులర్పిస్తున్న జర్నలిస్టు నాయకులు

అక్షర దర్బార్, తొర్రూరు : అసమాన కలం యోధుడు షోయబ్ ఉల్లాఖాన్ అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మన బోయిన యాకయ్య అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అక్షర సమరం చేసిన కలం కార్మికుడు షోయబ్ ఉల్లాఖాన్ 76వ వర్ధంతి సందర్భంగా గురువారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ...సమ సమాజ నిర్మాణం కొరకు అణగారిన వర్గాల ప్రజల కోసం మంచి చేయాలన్న తపనతో, జాతీయోద్యమ స్ఫూర్తితో జర్నలిజాన్ని వృత్తిగా ఎంచుకొని సమ సమాజ స్థాపన కోసం అక్షరాన్ని ఆయుధంగా చేసుకోని పోరాడిన కాలం యోధుడని కొనియాడారు. కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు చేను రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు పొడగంటి శేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి వేర్పుల మహేందర్, జర్నలిస్టు సంఘం నాయకులు పున్నం సారయ్య, కటకం రమేష్, సర్వే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో ఎమ్మెల్యే తనిఖీ..

రికార్డులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రేవూరి

అక్షర దర్బార్, పరకాల: గురువారం పరకాల పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి కళాశాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు. కళాశాలలో విద్యా ప్రమాణాలు పాటించాలని, నాణ్యతతో కూడిన గుణాత్మక విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి ఉన్నారు.

దుర్గంధంగా పాత బీటుబజార్

- మురికి కూపంగా మారిన రహదారి
- ఇబ్బందులు పడుతున్న స్థానికులు

వరంగల్: గ్రేటర్ వరంగల్ పరిధిలోని 28వ డివిజన్ పాత బీట్ బజార్ దుర్గంధ భరితంగా మారింది. వ్యాపార,వాణిజ్య కేంద్రమైన ఈ ప్రాంతంలో వర్షాలకు వచ్చిన నీరు బయటికి పోయే మార్గం లేక రోడ్లపై నిలిచిపోతున్నాయి. అంతేకాకుండా డ్రైనేజీ సైతం రోడ్లపైకి వచ్చి దుర్గందం వెదజల్లుతోంది. ఈ విషయాన్ని స్థానిక కార్పొరేటర్ కు, కమిషనర్ కు విన్నవించినా ఎలాంటి ఫలితం లేకుండా పోయిందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

డ్రైనేజీ పేరుకుపోయి దుర్గంధంగా మారిన రోడ్డు

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి

నర్సంపేట లో ధర్నా నిర్వహిస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు

బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకట్ నారాయణ గౌడ్

అక్షర దర్బార్, నర్సంపేట: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా రెండులక్షల వరకు రుణమాఫీ చేసి తీరాలని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగేల్లి వెంకట్ నారాయణ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం నర్సంపేటలోని అంబేద్కర్ సెంటర్లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్ రెడ్డి, BRTU జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు, పట్టణ ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, కౌన్సిలర్లు ఎండి పాషా దేవుడు తిరుమల సదానందం గందె రజిత చంద్రమౌళి రామ సాయం శ్రీదేవి సుధాకర్ రెడ్డి ముఖ్య నాయకులు, మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహ రాములు క్లస్టర్ ఇన్చార్జులు మచ్చిక నరసయ్య, మోటూరి రవి, తాళ్ల పెల్లి రాంప్రసాద్, కట్ల సుదర్శన్ రెడ్డి, కడారి కుమారస్వామి, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు కుమ్మల కరుణాకర్ కార్మిక విభాగం పట్టణ అధ్యక్షుడు కొల్లూరి లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న డీటీఎఫ్ నాయకులు

బాలికలను దృఢంగా తయారు చేయాలి

డీటీఎఫ్ జిల్లా కన్వీనర్ తిరుపతిరెడ్డి

అక్షర దర్బార్, మహాదేవపూర్ : బాలికలను విద్యార్థి దశలోనే మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంచాలని డీటీఎఫ్ జిల్లా కన్వీనర్ తిరుపతి రెడ్డి అన్నారు. కలకత్తా సంఘటనకు నిరసనగా గురువారం మండల కేంద్రంలోని ఎం ఆర్ సి భవనం వద్ద డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిటిహెచ్ జిల్లా కన్వీనర్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలకు స్వీయ రక్షణ ఎంతో అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు మధు, అడ్ హక్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, వీరన్న, రాజిరెడ్డి, హెచ్ఎం సరిత పాల్గొన్నారు.

అర్హులకు అందని ద్రాక్షలా రుణమాఫీ

- ఏకకాలంలో మాఫీ చేయాలి
- మాజీ ఎమ్మెల్యే గండ్ర

అక్షర దర్బార్, రేగొండ: అర్హులైన రైతులకు అందని ద్రాక్షలా రుణమాఫీ ఉందని, ఏకకాలంలో రైతులందరికీ రుణమాఫీ చేయాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేగొండలో ధర్నా చేపట్టారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర ముఖ్య అతిథిగా హాజరై పరకాల భూపాలపల్లి రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రూ.2 లక్షల రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, రేగొండ టౌన్ అధ్యక్షులు కోలేపాక బిక్షపతి, రాష్ట్ర యువ నాయకులు సాంబారి సాయి, నాయకులు మాదాడి కరుణాకర్ రెడ్డి, దగ్గు వెంకటేశ్వర్లు, గోపు రాంరెడ్డి, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సతీష్ మృతి సంఘానికి తీరని లోటు

అక్షర దర్బార్, వరంగల్: వరంగల్ టౌన్ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు ఎలకంటి సతీష్ అకాల మృతి సంఘానికి తీరని లోటని తెలంగాణ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు దేవరకొండ నరేందర్ రావు నాయీ అన్నారు. గురువారం దశదిన కార్యక్రమం,సంతాపసభ చార్ బౌలీలోని ఎమ్మెస్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి శ్రీరాముల సురేష్ నాయీ, రాష్ట్ర నాయకులు యాక నారాయణ, రాచాల సతీష్ నాయి, కొలనుపాక కుమార స్వామి, అల్వాల్ అధ్యక్షులు విష్ణునాయి, మేడ్చల్ అధ్యక్షులు మధు నాయీ, హైదరాబాద్ జంట నగరాల అధ్యక్షులు రాకేష్ నాయి, వరంగల్ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు ఎడ్ల మురళి, కార్పొరేటర్ రాములు పాల్గొని సంతాపం తెలిపారు.

నగరంలో అంతర్రాష్ట్ర దొంగల ముఠా సంచారం

అప్రమత్తంగా ఉండాలని పోలీసుల సూచన

వరంగల్ : నగరంలో అంతర్రాష్ట్ర దొంగల ముఠా సంచరించున్నట్లు తమకు సమాచారం వచ్చిందని మట్టెవాడ సీఐ తుమ్మ గోపీ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటి యజమానులు ఇంటికి తాళం వేసి ఇతర ప్రాంతాలకు కానీ, వేరే ఊరికి వెళ్ళినప్పుడు నమ్మకస్తులైన పక్కింటి వారికి గాని, మట్టెవాడ పోలీసులకు సమాచారం ఇచ్చి వెళ్లాలన్నారు. అదే విధంగా అపార్టుమెంట్లు, కాలనీవాసులు సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. అనుమానితులు కనిపిస్తే డయల్ 100, 87126 85117, 87126 85005 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

రుణమాఫీపై తప్పుడు ప్రచారం సరికాదు

- రైతులు ఆందోళన చెందొద్దు
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్ భూపాలపల్లి: రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారం సరికాదని, 8 నెలల ప్రజా పాలనలో ప్రభుత్వానికి వస్తున్న మంచిపేరును చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ దొంగ ధర్నాలు, దీక్షలు, రాస్తారోకోలు చేస్తోందని, ప్రజలెవరూ మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో లేరని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు దేవన్ ఆధ్వర్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అర్హులైన రైతులకు తప్పకుండా రుణమాఫీ చేస్తామని చెప్పారు. పదేళ్లలో ఏనాడూ రైతుల గురించి మాట్లాడని కేటీఆర్ కు రైతు రుణమాఫీ గురించి మాట్లాడే అర్హత లేదని, ధర్నాలు, రాస్తారోకోలు చేయాలనుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. త్వరలోనే రైతులందరికీ రుణమాఫీ చేస్తామని వెల్లడించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

బీజేపీ,బీఆర్ఎస్ మాటలు నమ్మొద్దు

- కాంగ్రెస్ జిల్లా నాయకుడు సాయిలి ప్రభాకర్

అక్షర దర్బార్, గీసుకొండ : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ చేసి తీరుతుందని, రైతులు బీజేపీ, బీఆర్ఎస్ నేతల మోసపూరిత మాటలు నమ్మొద్దని జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయిలి ప్రభాకర్ అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని, బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎక్కడ కూడా రుణమాఫీ అమలు చేయలేదని మండిపడ్డారు.ఇప్పటికైనా బీజేపీ, బీఆర్ఎస్ నేతలు విమర్శలు మాని అభివృద్ధికి సహకరించాలని హితవుపలికారు.

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక తీజ్

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

అక్షర దర్బార్, నర్సంపేట రూరల్ : గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా తీజ్ ఉత్సవాలు నిలుస్తాయని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. గురువారం నర్సంపేట మండలంలోని బజ్జీ తండా జీపీ పరిధి చిన్న తండాలో నిర్వహించిన తీజ్ వేడుకల్లో ఎమ్మెల్యే మాధవరెడ్డి పాల్గొని సందడి చేశారు.

తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నూతన వధూవరులను ఆశీర్వదించిన కాళీ ప్రసాద్

అక్షర దర్బార్ సంగెం : సంగెం మండలంలోని నార్లవాయి గ్రామానికి చెందిన సిద్ద నాగరాజు-సౌమ్య దంపతుల వివాహ వేడుకకు పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఆయనవెంట జిల్లా కార్యదర్శులు మొలుగూరి శ్రీనివాస్ (ఛౌకీధార్), కూతురు రాజు, రాష్ట్ర బీజేవైఎం కో ఆర్డినేటర్ చంద్రమౌళి, మాజీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బెజ్జంకి శేశాద్రి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి భూక్యా వెంకన్న పాల్గొన్నారు.

దంపతులను ఆశీర్వదిస్తున్న కాళీప్రసాద్